క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఎర్రగుంట్ల : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి అందజేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడే బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పలువురికి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన


పంటలను పరిశీలిస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : మండలంలోని పలు గ్రామాల్లో స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్యలు మంగళవారం సంబటూరు, చదిపిరాళ్ల, పాచికలపాడు, పందిళ్లపల్లె గ్రామాలలో సాగు చేసిన మినుము పంటలను పరిశీలించారు. మరో రెండు రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. లేని పక్షంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ చెన్న కేశవరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, ఏఈఓ దస్తగిరి, వీఏఏలు జబ్బీరుద్దీన్, సతీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

శబరిమలైకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

జమ్మలమడుగు : అయ్యప్పస్వామి భక్తులకు జమ్మలమడుగు డిపో నుంచి శబరిమలైకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రవీన్ తెలిపారు. మంగళవారం స్థానిక డిపో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయ్యప్పస్వామి భక్తులకు సౌకర్యార్థం శబరిమలైకు అద్దెకు, లేదా రూటు సర్వీసుకు గాని తిప్పడం జరుగుతుందన్నారు. ఇందులో భక్తులకు గురుస్వామి, వంట మాస్టర్, అటెండర్‌తో సహా ఏడు మందికి ఉచితంగా ప్రయాణించటానికి వీలు ఉంటుందన్నారు. సెల్ చార్జింగ్, ఆడియోతోపాటు వీడియో కూడా బస్సులో కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్పస్వామి భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదు

పెద్దముడియం : ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం తగదని ఎంపీపీ కె.కె.సుధ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా కృషి చేస్తున్నారని, ఆదిశగా అధికారులు సేవలు అందజేయాలని సూచించారు. ప్రత్యేకించి సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ధనలక్ష్మీ అలంకారంలో వాసవీమాత


ధనలక్ష్మీ అలంకారంలో వాసవీమాత

వేంపల్లె : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో మంగళవారం వాసవీమాతకు అభిషేకం, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వైశ్యుల దేవత వాసవీమాతను కోటి రూపాయల నగదు, బంగారు, వెండి నగలతో ధనలక్ష్మిదేవిగా అలంకారం చేశారు. ధనలక్ష్మీ అలంకారంలో ఉన్న వాసవీమాతను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బి.భాగేశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, కాంబోజి నిర్మల, కార్యదర్శి సంధ్యారాణి, సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవీ కళ్యాణ మండప కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పులివెందుల రూరల్ : జిల్లాస్థాయిలో జరిగిన నేషనల్ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో నల్లపురెడ్డిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఇలియాజ్‌బాషా పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తను తయారు చేసిన రిపోర్టును జ్యూరి మెంబర్ల ఎదుట ప్రదర్శించగా ఆ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థికి గైడ్ టీచర్‌గా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు మహేశ్వరరెడ్డి వ్యవహరించారు. హెడ్మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

జగన్‌తోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్


పెండ్లిమర్రి : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి


ముద్దనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఆయన మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. నందిమండలం గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్లల్లో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించి జెండాను ఎగవేశా రు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రోకార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, మాజీ ఎంపీపీ అనూరాధ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : పెద్దచెప్పలిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. పెద్ద చెప్పలి సచివాలయం పరిధిలో రూ.20.40 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. అలాగే రూ. 2.53 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుమిత్రారాజశేఖర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రాజుపాళెం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని దుగ్గాయపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్బిరెడ్డి వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు ఈ నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 16 కోట్ల 77 లక్షల రూపాయలను అందజుశారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలోఎంపీడీవో కేఆర్‌ఎం ప్రసాద్, జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, మాజీ జడ్పీటీసీ పచ్చారు వెంకటేసు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : ఎస్.పాలగిరి సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అధికార దాహంతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు గ్రామాల్లోకి రావడం జరుగుతోందని వారి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : నాగిరెడ్డిపల్లి సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో సీకేదిన్నె జెట్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలను వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించారన్నారు. అనంతరం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే పుస్తకాలను ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏపీ మైనార్టీ బోర్డు మెంబర్ హిదాయతుల్లా, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, మండల సమన్వయకర్త గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : స్థానిక భాకరాపురంలోని కె.వెలమవారిపల్లె సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పులివెందుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు విడుదల చేశారని అందుకే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్లు చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి సంబంధించిన కిట్లను సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులకు ఆయన పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పైడిపాలెం సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివారెడ్డిలు పాల్గొని మా నమ్మకం నువ్వే జగన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని చిలేకాంపల్లెలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ ఫలాలు, ప్రతి కుటుంబానికి అందడంతో ప్రజలు మళ్లీ జగనన్న కావాలంటున్నారన్నారు. ఎంపీపీ మాధవీబాలకృష్ణ, జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ బగాదమ్మాఉత్తయ్య, ఎంపీటీసీ వర్ధనాకిరణ్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి పాల్గొని సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మట్లాడారు. నాలుగున్నరేళ్ల కాలంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. అందుకే జగనే మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా గంగాదేవి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని అగడూరు సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు రవీంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సచివాలయం వద్ద కార్యక్రమ కిట్లను పంపిణీ చేసి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ గంగాభవాని, ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, గృహసారథుల కన్వీనర్ రజినీకాంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : వెలిదండ్ల సచివాలయంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథఖాలు అందించి నేరుగా లబ్ధి చేకూర్చారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిపై డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి బస్టాండు వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ మల్లికార్జునరెడ్డి ఇంటిలో పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని 1, 2వ వార్డుల్లో నిర్వహించిన జగనన్నే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఇప్పటికే జిందాల్ స్టీల్‌ప్లాంట్‌తో పాటు, పర్యాటక కేంద్రమైన గండికోటను అభివృద్ధి చేయడంలో భాగంగా ఒబెరాయ్ హోటల్స్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కాబట్టి ప్రజలు రాబోయే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, బీసీ నాయకుడు చంద్రమౌళి, కౌన్సిలర్ పోచిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : పెద్దండ్లూరులో నిర్వహించిన 'ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో మండల ఎంపీపీ గుద్దేటి హరిత పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి అభివృద్ధి జరగాలంటే జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడ కుళాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇంచార్జి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీకేదిన్నెలో మాట్లాడుతున్న జెట్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి


పులివెందులలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి


చక్రాయపేట : మాట్లాడుతున్న వైఎస్ కొండారెడ్డి


వేములలో మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి

ముద్దనూరులో..

ముద్దనూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 4 రోడ్ల కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, పంచాయతీ ఈఓ నరసింహులు, ఎంపీటీసీ ఇంద్రాణి, ఉప సర్పంచ్ వీరంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : కలమల్ల గ్రామ పంచాయతీ 1లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఉమమండలాధ్యక్షుడు పొన్న శ్రీను, సున్నపురాళ్లపల్లి సర్పంచ్ వరలక్ష్మీ, ఎంపీడీఓ రంతుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతం దిశగా అడుగులు

వల్లూరు : సహకార సంఘాల బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్య నిర్వహణాధికారి రామ చంద్రయ్య తెలిపారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంఘ పరిధిలోని రైతులందరి సహకారాలతో మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించిన సహకార సంఘాలు రోజురోజుకూ మరింత బలపడుతున్నాయన్నారు. అనంతరం సంఘ పాలక సభ్యులు, రైతులు, సిబ్బందితో సహకార ప్రతిజ్ఞను చేయించారు. వీటి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ఈ ఏడాది సంఘం సాధించిన అభివృద్ధిని గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘ సిబ్బంది, పాలక వర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : సున్నపురాళ్లపల్లి, తిప్పలూరు సహకార సొసైటీలలో రుణాలు తీసుకున్న రైతులు రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీల అభివృద్ధికి సహకరించాలని తిప్పలూరు, సున్నపురాళ్లపల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్లు పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా కార్యాలయాలలోలో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సంఘం సీఓలు జీఎస్ శర్మ, నంద్యాల శ్రీకాంత్‌రెడ్డిలు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వీరభాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఇతరులు రైతులు పాల్గొన్నారు.

ప్రారంభమైన కార్తికమాస ఉత్సవాలు


స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నూరు : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక మహోత్సవ పూజలు ప్రారంభమయ్యాయి. చెన్నూరు పెన్నా నది ఒడ్డున వెలసిన మల్లేశ్వరస్వామి ఆలయంలో ఉదయం గోపూజ కార్యక్రమాన్ని వేద పండితుల చేతుల మీదుగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలపల్లి గ్రామ సమీపంలో ఉన్న కాశీవిశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పరపల్లి గ్రామ సమీపంలో ఉన్న నాగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఆకాశదీపం ఆరోహణ నిర్వహించారు. కొండపేట శివాలయం, బలసింగాయపల్లి గ్రామ సమీపంలో ఉన్న కైలాసగిరి కొండల్లో వెలసిన సిద్దలింగేశ్వర స్వామి, రామనపల్లి, ఓబులంపల్లి తదితర శివాలయాల్లో పూజలు నిర్వహించారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు


వేంపల్లెలో మాట్లాడుతున్న డీఎస్పీ వినోద్‌కుమార్

వేంపల్లె : మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన వేంపల్లె పోలీస్‌స్టేషన్‌లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న కొందరిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రశాంత జీవితం గడపాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ చాంద్‌బాషా, ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబది పాల్గొన్నారు.

శాంతియుతంగా జీవించండి

కొండాపురం : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఎఆర్ డీఎస్పీ రమణయ్య తెలిపారు. మంగళవారం కొండాపురం సర్కిల్ కార్యలయం వద్ద నేరచరిత్ర గల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. నేరాలు చేసిన వారు జైల్లో ఉంటే బయట వారి కుటుంబాలు రోడ్డున పడ్డారన్నారు. కార్యక్రమంలో కడప సీఐ వెంకటేశ్వర్లు, కొండాపురం సీఐ వేణుగోపాల్, ఎస్ఐ యోగేంద్ర, తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ మోహన్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది


మాట్లాడుతున్న ఆర్డీఓ జి.శ్రీనివాసులు

జమ్మలమడుగు : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆర్డీఓ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఎల్‌ఓలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు కచ్చితంగా ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించాలన్నారు. చాలా మంది యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవటానికి ముందుకు రావడంలేదన్నారు. ఓటు హక్కు అనేది లేకపోతే మనం దేశం పౌరులుగా గుర్తింపు ఉండదనే సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో వెళ్లి ఓటర్ల వివరాలతోపాటు మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎవరైనా ఉంటే వారిని గుర్తిస్తే తమకు వివరాలను తెలపాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన సమాచారం మేరకు తాము కూడ క్షేత్రస్థాయిలో వెళ్లి మరణించిన వారిని, ఇతర ప్రాంతాలలో ఉన్న వారిని గుర్తించి తొలగిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాలలో ఓటర్ల జాబితాను విడుదల చేశామన్నారు. అందులో ఓటు హక్కులేని వారు తిరిగి ఓటును ఎక్కించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీ షఫి, రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

లే అవుట్లకు అనుమతి తప్పనిసరి


భవనాల లే అవుట్లను తనిఖీ చేస్తున్న కృష్ణసింగ్

వేంపల్లె : వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో కమర్షియల్ భవనాలకు లే అవుట్ల అనుమతులు తప్పనిసరి అని కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి కృష్ణసింగ్ తెలిపారు. మంగళవారం ఆయన వేంపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న లే అవుట్లను తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలో ఎక్కువగా అనుమతి లేని భవనాలు మరియు కమర్షియల్ భవనాల లే అవుట్లు గుర్తించి వారికి తప్పకుండా అనుమతులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ఎవరైనా సరే అనుమతి తీసుకోకుండా ఉంటే వాటిని తొలగించడంతోపాటు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్ల్యూపీఆర్‌ఎస్ గౌతమి, పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, సిబ్బంది అన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి, గ్రంథాలయాల వారోత్సవాలు


పులివెందులలో నెహ్రూ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్


జెఎన్‌టీయూలో నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి, తదితరులు


జమ్మలమడుగులో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పులివెందుల టౌన్ : నేటి బాలలే రేపటి పౌరులు అని.. ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక అహోబిలాపురం ప్రాథమిక పాఠశాలలో మాజీ ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేవలం చదువుకే అంకితం కాకుండా దేశ భవిష్యత్‌కు పాటుపడాలన్నారు. సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, కో అప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనాథరెడ్డి, హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. స్థానిక గుంతబజార్‌లో ఉన్న గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి కిరణ్ ఘనంగా నిర్వహించారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని జెఎన్‌టీయూ కళాశాలలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు డిష్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెఎన్‌టీయూ అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వేముల : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ చల్లా గంగాదేవి మాట్లాడుతూ ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఎఫ్‌ఏ-2 పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆమె బహుమతులను ప్రదానం చేశారు. సర్పంచ్ రామాంజనమ్మ, గ్రంథాలయ అధికారి గంగాధర, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంపల్లె : గ్రంథాలయాలు జ్ఞానాన్ని అందించే విద్యాలయాలు అని గ్రంథాలయ అధికారి మాధవ రావు తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీనుండి 20వ తేదీవరకు వారం రోజులపాటు వివిధ కార్యక్రమాల ద్వారా గ్రంథాలయాలపట్ల అవగాహన కల్పించాలని కోరారు. పోస్టర్ల పోటీలు, ఉపన్యాస, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారిణి వనజకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ స్థల దాత వీరారెడ్డి కుమారుడు మల్లికార్జునరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసిఘనంగా నివాళులర్పించారు.గ్రంథాలయ అధికారిని గంగాదేవి పిల్లలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి శేఖర్, పాఠశాల పీడీ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తొండూరు : స్థానిక శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ మహేశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ రమా ముకుందారెడ్డిలు హాజరై మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారిణి స్వరూపరాణి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల : స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గ్రంథాలయ అధికారిణి జయమ్మ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దిగువ లింగాల, ఎగువ లింగాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

జమ్మలమడుగు : పట్టణంలో బాలల దినత్సోవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, విద్యార్థులతో నేహ్రూ వేషధారణలు వేయించారు. విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా లైబ్రరీయన్ జింకా శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గడియారం సాహితీపీఠం అధ్యక్షుడు ఎంఎల్ నారాయణరెడ్డి పాల్గని నేహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు.

ఎర్రగుంట్ల : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల్లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలో నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివలర్పించారు. అలాగే స్థానిక ప్రభుత్వ గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నెహ్రూ చిత్ర పటానికి నివాలర్పించినట్లు గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఉమాదేవి తెలిపారు.

పెండ్లిమర్రి : పెండ్లిమర్రి, నందిమండలం గ్రంథాలయాల్లో గ్రంథాలయ అధికారులు మల్లేశ్‌రెడ్డి, శిరీషల ఆధ్వర్యంలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించా రు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.

చింతకొమ్మదిన్నె : స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి ఇబ్రహీం తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రంథాలయ వారోత్సవాలను మండల విద్యాశాఖాధికారి-2 రమాదేవి ప్రారంభించారు.

చెన్నూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక సహకార సొసైటీ, స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలన్నారు. ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు